నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

సోమవారం 16 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 16, 2023 | RANGAREDDY | పేజీలు : 12 PAGES




షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్‌కు బీఫామ్ అందిస్తున్న సీఎం కేసీఆర్

మేనిఫెస్టో..

- అన్నదాతకు అన్నింటా అండ.. సంక్షేమానికి పెద్దపీట
- కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ ధీమా
- దశలవారీగా రైతుబంధు సాయం, ఆసరా పింఛన్ల పెంపు
- సౌభాగ్యలక్ష్మి, అన్నపూర్ణ వంటి కొత్త పథకాల ప్రకటన
- అన్ని వర్గాలకు అగ్రతాంబూలాలిచ్చిన సీఎం కేసీఆర్
- సంతృప్తి వ్యక్తం చేస్తున్న అన్ని వర్గాల ప్రజలు.. అంబరాన్నంటిన సంబురాలు

## సన్నబియ్యం.. రూ. 400లకే సిలిండర్

# సంబురం

### సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

సకలజనుల సంక్షేమం.. సమగ్రాభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపకల్పన చేసింది. ఆదివారం తెలంగాణ భవన్‌లో సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోపై ఉమ్మడి జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ఏమాత్రం రాజీపడకుండా పాత పథకాలకు సంబంధించిన సాయాన్ని పెంచుతూనే.. మరిన్ని కొత్త పథకాలను ప్రకటించడంపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మరోసారి అధికారంలోకి రాగానే అన్నపూర్ణ పథకం కింద రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని సీఎం ప్రకటించారు. అంతేకాకుండా ఇప్పుడిస్తున్న ఆసరా పింఛన్లను 5వేల వరకు, రైతుబంధు సాయాన్ని రూ.16వేల వరకు దశలవారీగా పెంచనున్నట్లు పేర్కొన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన పేద మహిళలకు ప్రతి నెలా రూ.3వేల భృతి ఇస్తామన్నారు. కేసీఆర్ బీమా పేరిట ప్రతి ఇంటికీ ఆర్థిక ధీమా కల్పిస్తామని, అందుకోసం ప్రతి ఏడాది ఎల్ఐసీ ప్రీమియం ప్రభుత్వమే చెల్లించనున్నట్లు తెలిపారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలతోపాటు, అందులోలేని అనేక పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత మ్యానిఫెస్టోను సైతం కచ్చితంగా అమలు చేసి తీరుతారన్న నమ్మకాన్ని ప్రజానీకం వ్యక్తం చేస్తున్నది. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతిపక్ష పార్టీల్లో గుబులు పుట్టిస్తుండగా.. బీఆర్ఎస్ అభ్యర్థులు మాత్రం గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

-రంగారెడ్డి, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ)




కడ్తాల్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# సమర శంఖారావం

**నేటి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం**

**కల్వకుర్తి, షాద్‌నగర్ నియోజకవర్గాల అభ్యర్థులు జైపాల్‌యాదవ్, అజయ్యయాదవ్‌లకు బీ-ఫామ్‌లు అందజేసిన సీఎం కేసీఆర్**

షాద్‌నగర్/ఆమనగల్లు, అక్టోబర్ 15 : నేటి నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రచారం హోరెత్తనున్నది. ఆదివారం సీఎం కేసీఆర్ ఎన్నికల శంఖారావాన్ని పూరించగా.. జిల్లాలోనూ ఎన్నికల ప్రచారం ప్రారంభించేందుకు బీఆర్ఎస్ అభ్యర్థులు అంతా సిద్ధం చేసుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గ అభ్యర్థి జైపాల్‌యాదవ్, షాద్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థి అంజయ్య యాదవ్‌లకు సీఎం కేసీఆర్ బీ-ఫామ్‌లను అందజేయగా.. నేడు మిగతా నియోజకవర్గ అభ్యర్థులకు అందించనున్నారు. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో ఒక విడుత ప్రచారాన్ని పూర్తి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థులు.. నేటి నుంచి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు. బైక్ ర్యాలీలు, రోడ్ షోలు, సభలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారానికి ప్రణాళికలు రూపొందించుకున్నారు.



కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు బీఫామ్ అందిస్తున్న సీఎం కేసీఆర్



షాద్‌నగర్ పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో కొలువుదీరిన అమ్మవారు..

## అమ్మవు నీవే.. అఖిల జగాలకు..

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు షురూ అయ్యాయి. ఆదివారం మొదటి రోజు అమ్మవారు బాలాత్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. -న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ